
# జనవాహిని



ప్రచురణ :తెలంగాణ, | సంపుటి-08 | సంచిక :99 | శనివారం . 3 , ఫిబ్రవరి, 2024 | పేజీలు : 8 | వెల : 2/-


# భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుంది

**బీజేపీ హయాంలోనే దేశం ముందుకు వెళ్తుంది**

**భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పోలో ప్రధాని**



ప్రధాని నరేంద్రమోడీ ఢిల్లీలో జరుగుతున్న భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2024ని సందర్శించి, భారతదేశంలో ఆటోమొబైల్ పరిశ్రమను ఉద్దేశించి మాట్లాడారు.

## ధరణితో భూములు కోల్పోతే తిరిగి అప్పగిస్తాం

**ఇంద్రవెల్లి సభలో డిప్యూటీ సీఎం భట్టి**

ధరణి మూలంగా భూములు కోల్పోయిన గోండు గిరిజనులకు తిరిగి ఆ భూములను అప్పగిస్తామని ఇంద్రవెల్లి సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. పోరాట యోధులు అమరుల, తాడిత పీడితుల ఆలోచనలను ఈ ప్రభుత్వం అమలు చేస్తుందని ఇటీవల రెండు కార్యక్రమాలు చేపట్టిందన్నారు. కళాకారులకు అందించే నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డులను అందిస్తామని ఇటీవలే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేశారని తెలిపారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తామని ఇంద్రవెల్లి అమరుల స్థూపంగా ప్రమాణం చేశాం.. సభల్లో స్పష్టం చేశామన్నారు.అధికారంలోకి రాగానే ఇదే అమరుల స్తూపం సాక్షిగా నాగోబా దేవాలయం సాక్షిగా అభివృద్ధి పనులు ప్రారంభించామని తెలిపారు. నేటి ఇంద్రవల్లి సభ సువర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజు అని అన్నారు.

# కాంగ్రెస్ కనీసం 40 సీట్లు గెలుస్తుందా.?

**మీకు దమ్ముంటే వారణాసిలో బీజేపీని ఓడించండి**

**కాంగ్రెస్ కు బెంగాల్ సీఎం, టీఎంసీ చీఫ్ మమతా సవాల్**



బీజేపీని గద్దె దించాలని, ప్రధాని నరేంద్రమోడీకి అధికారాన్ని దూరం చేయాలని ప్రతిపక్షాలు అన్నీ కలిసి 'ఇండియా కూటమి'ని ఏర్పాటు చేశాయి. అయితే, ఇటీవల కాలంలో కూటమిలో విబేధాలు తారాస్థాయికి చేరినట్లు తెలుస్తోంది.



## కాంగ్రెస్ సిద్ధాంతాలను విభేదించేవారు వెళ్లినా ఫర్వాలేదు

**కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ వ్యాఖ్యలు**

కాంగ్రెస్ సిద్దాంతాలకు వ్యతిరేకంగా ఉండేవారు తమ పార్టీలో నుంచి వెళ్లిపోయినా తమకు ఎటువంటి ఇబ్బంది లేదని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. శుక్రవారం రాహుల్ గాంధీ తాను చేపట్టిన 'భారత్ జోడో న్యాయ యాత్ర'లో భాగంగా పశ్చిమ బెంగాల్‌లో 'డిజిటల్ మీడియా వారియర్స్' కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అస్సాంలో కాంగ్రెస్ పార్టీ పతనం, ఆ రాష్ట్ర సీఎం హిమంత బిశ్వ శర్మ గురించి అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ.. హిమంత, మిలింద్ దేవరా వంటి వ్యక్తులు కాంగ్రెస్‌కు విడిచిపెట్టాలకున్నానని తెలిపారు.

# ప్రభుత్వాన్ని కూల్చే దమ్ముందా

- ఎవడైనా పడగొడతామంటే చీరి చింతకు కడతాం
- పడగొడతామన్న వారిని పండబెట్టి తొక్కుతాం
- పడగొడతామన్న వారి పళ్లు రాలగొడతాం
- అలాంటి వాళ్లను ఊళ్లో యేపచెట్టుకు కట్టి కోదండం ఎక్కిస్తాం
- అలాంటి ఆలోచన వచ్చినోళ్లను ఊర్ల నుంచి తరిమి కొట్టాలి
- ఇంద్రవెల్లి సభ వేదికగా బిఆర్ఎస్ నేతలపై రేవంత్ నిప్పులు
- ఇచ్చిన హామీల మేరకు అమలుకు కట్టుబడి ఉన్నాం
- త్వరలోనే 500 కే గ్యాస్..ప్రియాంక చేతుల మీదుగా ప్రారంభం
- పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌నే గెలిపించాలని పిలుపు



తమ ప్రభుత్వం రెండుమూడు నెలల్లో కూలిపోతుందని.. పగడొడతామ న్నోళ్లను యాపచెట్టుకు కట్టి ఏలాడదీస్తామని, ప్రభుత్వాన్ని పడగొడతామన్న వారిపై సిఎం రేవంత్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఫిబ్రవరి1న గ్రూప్-1 నోటిఫికేషన్ ఏమైంది

**ఔటర్ చుట్టూ భూమలుపై విచారణ ఏదీ**

**బిఆర్ఎస్ అవినీతిపై విచారణలో కాంగ్రెస్ వెనకడుగు**

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు**

గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్, కేసీఆర్ మీద ఉన్న కోపంతోనే ప్రజలు కాంగ్రెస్ గెలిపించారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు.



## ఆరు గ్యారెంటీలపై చేతులెత్తేసిన కాంగ్రెస్

- ఇచ్చిన హామీల కోసం కేంద్రంవైపు చూపు
- కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది కల్ల
- ప్రాంతీయ పార్టీలతోనే దేశానికి రక్ష
- మేడ్చెల్ కృతజ్ఞత సభలో బిఆర్ఎస్ నేత కెటిఆర్




## తుప్రాన్ రెసిడెనిన్షియల్ స్కూల్ లో ఆకస్మిక తనిఖీ చేసిన

**- మంత్రి పొన్నం ప్రభాకర్**

**విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్న మంత్రి**

**సమస్యల పరిష్కారానికి వెంటనే చొరవ తీసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్**



## తెలంగాణ రాష్ట్ర గవర్నర్ నూ కలిసి శుభలేఖను అందజేసిన మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దంపతులు

హైదరాబాద్ గవర్నర్ తమిళిసై సౌందర్య రాజన్ ని రాజ్ భవన్లోని ఆమె నివాసంలో కలిసి తన తమ్ముడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి కుమారుడు లోహిత్ రెడ్డి వివాహానికి తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాధురి దంపతులు ఆహ్వానించారు. వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరారు తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గవర్నర్ తమిళసై మా సోదరుడు కుమారుడి వివాహనీకు హాజరుకావాలని కోరుకున్నారు



# మనం ఒక్కటిగానే ఉంటాం

- కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు మనం ఒక్కటే
- దేశాన్ని విచ్ఛిన్నం చేసేలా మాట్లాడితే సహించేది లేదు
- ప్రత్యేక దేశం డిమాండ్‌పై మల్లికార్జున్ ఖర్గే స్పష్టం
- జార్ఖండ్, ప్రత్యేక దేశంపై లోక్‌సభలో రగడ

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు వాడీవేడిగా సాగుతున్నాయి. ప్రారంభమైన రెండ్రోజులు సాఫీగా సాగినా శుక్రవారం మాత్రం హాట్ హాట్‌గా నడిచాయి. బుధవారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగంతో సభ ప్రారంభమైంది.. గురువారం మాత్రం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంతో ప్రశాంతంగా ముగిసింది. శుక్రవారం మాత్రం ఉభయ సభలు ప్రారంభం కాగానే ఇండియా కూటమి సభ్యులు ఝూర?ండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్ అరెస్ట్ అంశాన్ని లేవనెత్తారు.



## తండాల్లో నాటు సారా తయారీ స్థావరాలపై ఎక్సైజ్ మరియు ప్రొహిబిషన్ దాడులు



**సిద్ధిపేట: హుస్నాబాద్ జనవాహిని ప్రతినిధి టి.రాజేందర్**

సిద్ధిపేట జిల్లా టాస్క్ ఫోర్స్ అక్కన్నపెట పోలీస్ స్టేషన్ ఎస్.ఐ గారు మరియు పోలీసులు సంయుక్తంగా అక్కన్నపేట మండల పరిధిలోనీ వివిధ తండాల్లో గల నాటు సారా తయారీ స్థావరాల పై దాడులను నిర్వహించి సుమారు (100) లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేయటం జరిగింది, మరియు (1) లీటర్ నాటుసారా నీ పట్టుకుని ఒకరి పై కేసు నమోదు చేయటం జరిగింది అని ప్రోహిబిషన్ ఎక్సైజ్ సి. ఐ శ్రీ సి. హెచ్ పవన్ ఒక ప్రకటనలో తెలిపారు, ఈ దాడుల్లో డి టీ ఎఫ్ ఎస్ ఐ %వీ%.సరిత, %హా×% దామోదర్,%ఎజ% లు రాజమల్లారెడ్డి,చెన్న గౌడ్,%ఖఖీ% మరియు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా నాటుసారా తయారు చేయటం, అమ్మడం,రవాణా చేయటం నేరం అని, అట్టి నేరానికి పాల్పడిన వారిపై చట్ట పరమైన చర్యలు ఉంటాయని ......గత రెండు నెలల్లో (13) కేసులు నమోదయ్యాయి, 5 గురు వ్యక్తులని అరెస్ట్ చేశామని,800 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశామని,49 లీటర్ల నాటుసారని,4 ద్విచక్ర వాహనాలను,60 %ఎస్త్ర% బెల్లాన్ని,240 %ఎస్త్ర% పటికని స్వాధీన పరచుకున్నామని , బెల్లం వ్యాపారులకు సక్రమ పద్దతుల్లో విక్రయాలు జరపాలని నోటీసు లు అందజేసినామని,11 మందిని బైండ్ ఓవర్ చేశామని, బైండ్ ఓవర్ ఉల్లంఘించిన ఒకరికి (50,000/-)యాభై వేల రూపాయల జరమానా విధించామని తెలిపినారు.నాటుసారా తయారీ ఆపక పోయిన,గుడుంబా తయారీకి బెల్లం సరఫరా చేసినా %ూణ ఖష్% లు కూడా నమోదు చేస్తమని %జ×% పవన్ ఈ సందర్భంగా హెచ్చరించారు.

## కోహెడ మండల స్థాయిలో మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహణ



**సిద్ధిపేట :హుస్నాబాద్( జనవాహిని ప్రతినిధి టి . రాజేందర్)**

ఈ రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోహెడలో మండల గణిత ఫోరం ఆధ్వర్యంలో మండలంలోని ఉన్నత పాఠశాలలకు చెందిన 10వ తరగతి విద్యార్థులకు మండల స్థాయి గణిత ప్రతిభ పరీక్షను నిర్వహించడం జరిగింది, ఈ పరీక్షకు అత్యంత ప్రతిభ కలిగిన వివిధ పాఠశాలలకు చెందిన 30 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది, మండల స్థాయిలో ఇంగ్లీష్ మీడియం లో కోహెడ పాఠశాల నుండి జి.పూజిత, రామచంద్రపూర్ పాఠశాల నుండి వై.నవ్య మరియు బి.సునీత గుండారెడ్డిపల్లి పాఠశాల నుండి శృతి కీర్తన లు ఎంపిక కావడం జరిగింది, అదేవిధంగా తెలుగు మీడియంలో శనిగరం పాఠశాలకు చెందిన ఎస్.లాస్య, జి.హరీష్, ఎస్.రమ లు ఎంపిక కావడం జరిగింది, వీరంతా ఫిబ్రవరి 5వ తేదీన సిద్దిపేటలో జరిగే జిల్లాస్థాయి గణిత ప్రతిభా పోటీలో పాల్గొంటారు.లి. .ఈ కార్యక్రమంలో గణిత ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు జి.వేణుగోపాల్, మండల అధ్యక్షులు రవీందర్ పాల్ సింగ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రమాదేవి, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు నగేష్ మరియు గణిత ఉపాధ్యాయులు పరశురాములు, శ్రీనివాస్ రెడ్డి, విజయలక్ష్మి, అబ్దుల్ హమీద్, స్వామి మొదలైన వారు పాల్గొన్నారు.

## అందరి సహకారంతోనే అభివృద్ధి

**- తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ**



**పెద్దపల్లి: రామగిరి: (జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్)**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామాభివృద్ధి అందరి సహకారంతోనే జరిగిందని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు అన్నారు. శుక్రవారం గ్రామపంచాయతీ ఆవరణలో సెక్రటరీ పెండ్లి రమ్య, ఎంపీటీసీ ధర్మల రాజసంపత్ - శ్యామల అధ్వర్యంలో పాలకవర్గమును సన్మానించారు. ఐదు సంవత్సరాల కాలంలో గ్రామ అభివృద్ధిలో పాలకవర్గం పూర్తిగా చొరవ చూపిందని ఎంపీటీసీ సంపత్ అన్నారు. సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, ఉప సర్పంచ్ దుబ్బాక సత్య రెడ్డి, వార్డ్ సభ్యులు కొవ్వూరి సురేష్, ఉడుత శంకర్, బొంగురాల రవి, కుంట సదాలక్ష్మి, గెల్లు చామంతి కృష్ణ, ఉనుకొండ మధుకర్ రావు, వేగోళపు మల్లయ్య గౌడ్ లను ఘనంగా సన్మానించారు. ఎం.ఎల్.హెచ్.పి కర్రవుల నవ్య, ఏ.ఎన్.ఎం లు మన్నాల రాణి, ఆశ వర్కర్లు పంజా శాంత, గడ్డం సునీత, కారోబార్ కొండపర్తి శ్రీనివాస్, తెరాస అధ్యక్షులు భాద్రపు ప్రశాంత్ రావు, సందవెన కుమార్, బోగే సతీష్, ముక్కెర సతీష్, పెంచాల అభిలాష్, సిరిపురం రమేష్, డాంక రాజ్ కుమార్, ఓరం అనిల్ వర్మ, కండే భూమేష్ తదితరులు పాల్గొన్నారు.


# కామారెడ్డి ఎమ్మెల్యే సంచలన నిర్ణయం




**కామారెడ్డి ఫిబ్రవరి 02 జనవాహిణి** ప్రజల సమస్యల పరిష్కారం కోసం కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి మరో సంచలనానికి తెర తీశారు. ప్రజల కష్టాలు, సమస్యలు ఏవైనా ఉంటే తన కోసం టైం వేస్ట్ చేసుకోకుండా కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఫిర్యాదు పెట్టెలను ఏర్పాటు చేయిస్తున్నారు. ఈ మేరకు మేజర్ గ్రామపంచాయతీలకు మూడు నాలుగు ఫిర్యాదు పెట్టెలతో పాటు మిగతా గ్రామాలకు ఒక్కొక్క పెట్టెను పంపించారు. ఈ మేరకు భిక్కనూరు మండల బీజేపీ నాయకులతో పాటు, అన్ని గ్రామాల నాయకులకు ఫిర్యాదు పెట్టాలను పంపిశనివారం సాయంత్రం వరకు ప్రధాన కూడళ్ల వద్ద అమర్చనున్నారు. ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసేందుకు శుక్రవారం మండల కేంద్రానికి వచ్చిన ఆయన్ని కలిసిన స్థానిక బీజేపీ నాయకులతో ఈ విషయాన్ని ప్రస్తావించారు. అంతేకాకుండా ఫిర్యాదు పెట్టెలను వారం పది రోజులకు ఒకసారి తానే స్వయంగా వచ్చి తీసుకెళ్తానని ప్లాన్ కూడా చేసుకున్నట్లు దిశతో మాట్లాడుతూ చెప్పారు. మొత్తానికి రోడ్డు కోసం దగ్గరుండి ఇల్లు కూల్చి వేయించిన ఆయన ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా వారి అభిమానం చూరగొనే విధంగా ప్రజా సమస్యల పరిష్కారానికి ఫిర్యాదు పెట్టె ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం మరో సెన్సేషన్ కు దారి తీయనుంది.

# రాష్ట్ర ప్రభుత్వ సలహాదారునికి రక్తదాతల సమూహం ఆధ్వర్యంలో సన్మానం...

**- రక్తదాతల సమూహ సేవలను అభినందించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలి**



**కామారెడ్డి ఫిబ్రవరి 02 జనవాహిణి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులుగా ఇటీవల నియామకమైన మాజీ మంత్రివర్యులు మహమ్మద్ షబ్బీర్ అలీని కామారెడ్డి రక్తదాతల సమూహము ఆధ్వర్యంలో కలిసి అభినందనలు తెలియజేయడం జరిగింది.భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను చేపట్టాలని ఆకాంక్షించారు.కామారెడ్డి రక్తదాతల సమూహ ఆధ్వర్యంలో సంవత్సర కాలంలోనే 1950 యూనిట్ల రక్తాన్ని తలసేమియా చిన్నారులకు అందజేయడం జరిగిందని,గడిచిన 16 సంవత్సరాలుగా ఆపదలో ఉన్న వారికి సకాలంలో రక్తాన్ని అందజేస్తున్నామని వారికి తెలియజేశారు.కామారెడ్డి రక్తదాతల సమూహము ఆధ్వర్యంలో రక్తదానంలో చేస్తున్న సేవలను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ మరియు రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు డాక్టర్ వేదప్రకాష్,ప్రధాన కార్యదర్శి గంప ప్రసాద్,ఉపాధ్యక్షులు జమీల్ హైమద్ కిరణ్,యువజన కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్ లు పాల్గొనడం జరిగింది.

# ఆనారోగ్యంతో గురుకుల విద్యార్థి మధుమిత మృతి

## ఘన నివాళి అర్పించి,కుటుంబానికి అండగా నిలిచిన.. టి జి పి ఏ రాష్ట్ర అధ్యక్షులు

**అంబాల ప్రభాకర్(ప్రభు )లి పెద్దపల్లి:రామగిరి:(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్)** పెద్దపల్లి జిల్లా మల్లాపూర్ తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల,కళాశాల లో 10వ తరగతి చదువుతున్న తడగొండ మధుమిత గత నెల 22వ తారీకు అనారోగ్యంతో బాధపడుతుండగా అట్టి విషయాన్ని తమ తల్లిదండ్రులకు తెలియజేయగా మధుమితను ఇంటికి తీసుకువెళ్లి చికిత్స చేయిస్తున్న సమయం నుండి ఆరోగ్య పరిస్థితి విషమం కావడంతో కరీంనగర్ లోని నోవా హాస్పిటల్లో అడ్మిట్ చేయగా దురదృష్టవశాత్తు గురువారం రాత్రి సుమారు రెండు గంటల ప్రాంతంలో మరణించగా మధుమిత తన స్వగ్రామం రామడుగు మండలం తిరుమలపూర్ గ్రామంలో అంతక్రియలు నిర్వహించగా టి జి పి ఏ రాష్ట్ర మరియు జిల్లా నాయకులు పాల్గొని మధుమితకు ఘన నివాళులు అర్పించి వారి తల్లిదండ్రులకు మనోధైర్యాన్ని నింపారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు) మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జనరల్ గురుకులాలలో చదివిస్తున్న పిల్లలు అనారోగ్యంతో బాధపడుతుంటే మూఢనమ్మకాల వైపు వెళుతూ వైద్యం చేయించడం మానుకొని శాస్త్రీయ



అబద్ధమైన ఆలోచనలు చేస్తూ హాస్పిటల్ కి వెళ్లి ఆ వ్యాధికి సంబంధిత టెస్టులు చేస్తూ డాక్టర్ల సలహాలు సూత్రాలు పాటించి వారి పిల్లల ఆరోగ్యాలను కాపాడుకోవాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలోటి జి పి ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లాల ఇంచార్జ్ దార మధు,రాష్ట్ర సెక్యూరిటీ ఫోర్స్ కన్వీనర్ డి ఎస్ నందం,కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జీడి వెంకటస్వామి,ఉపాధ్యక్షులు సంగుపట్ల మల్లేష్,పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కె ఎల్ మూర్తి,జిల్లా సంయుక్త కార్యదర్శి మెరుగు తిరుపతి,జిల్లా కార్యవర్గ సభ్యులు కాలువ కుమార్,సెక్యూరిటీ ఫోర్స్ సభ్యులు అనిల్,మల్లాపూర్ పేరెంట్స్ కమిటి అధ్యక్షులు సుంచు మల్లేష్,ప్రధాన కార్యదర్శి వడుకాపూర్ రవి తదితరులు పాల్గొన్నారు.

# రుద్ర రెస్టారెంట్ ను ప్రారంభోత్సవం చేసిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధా రాణి

**పటాన్చెరు ఫిబ్రవరి 02 (జనవాహిని న్యూస్ ప్రతినిధి కావలి శ్రీనివాస్)** :సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల టోల్ ప్లాజా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన రుద్రా రెస్టారెంట్ ను ప్రారంభించిన సంగారెడ్డి జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధారాణి ఇట్టి కార్యక్రమంలో పిసిసి సభ్యులు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట నర్సింగ్ రావు ఎంపీటీసీ లు నాగేందర్ గౌడ్, గోవర్ధన్ గౌడ్ మండల నాయకులు మద్ది ప్రతాప్ రెడ్డి జై శంకర్ గౌడ్ రవీందర్ గౌడ్ తులసిదాస్ బాలకృష్ణ గౌడ్ ఆంజనేయులు కావలి శంకర్ డాక్టర్ వీరేశం విజయ్ కుమార్ మ్యాకల యాదగిరి దయాకర్ రెడ్డి జైపాల్ రెడ్డి మహిపాల్ రెడ్డి శ్రవణ్ రెడ్డి లలితమ్మ అశోక్ గౌడ్ సుధాకర్ మోహన్ సందీప్ కిరణ్ తదితర నాయకులు పాల్గోన్నారు



# తుప్రాన్ రెసిడెనిన్షియల్ స్కూల్ లో ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్








**- విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్న మంత్రి..**
**- సమస్యల పరిష్కారానికి వెంటనే చొరవ తీసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్**

(జనవహిణి బ్యూరో భానుబాబు)

మెదక్,ఫిబ్రవరి 2:మెదక్ జిల్లా తుప్రాన్ రెసిడెన్షియల్ స్కూల్ లో రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ గారితో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు.. స్కూల్ లో ఉన్న సమస్యల పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.. తుప్రాన్ రెసిడెన్షియల్ స్కూల్ లో 640 మంది విద్యార్థులు చదువుతున్నారు.. పాఠశాల ఆవరణ శుభ్రంగా లేకపోవడం , విద్యార్థుల హాస్టల్ వసతి క్లాస్ రూం గదులు ఒకే రూంలో ఉండడంతో అధికారులను పిలిపించి మాట్లాడారు.. ఆర్డీవో జై చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయినుద్దిన్ తహశిల్దార్ విజయలక్ష్మి లని పిలిపించి స్కూల్ సమస్యల పై ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు.. స్కూల్ లో వాటర్ ప్లాంట్ మరమత్తుల కోసం మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా 50 వేల రూపాయలను పాఠశాల సిబ్బందికి అందించారు.. స్కూల్ లో కాంపౌండ్ లేకపోవడంతో కుక్కలు వస్తున్నాయని సిబ్బంది మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.. విద్యార్థులు కొంత మంది చెట్ల కింద చదువుతుండడంపై ఆరా దిశారు... వెంటనే అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్రా వెంకటేశం తో పాటు రెసిడెన్షియల్ స్కూల్స్ కమిషనర్ రమణ బాబు గారితో ,మెదక్ కలెక్టర్ రాజర్షి షా తో ఫోన్ లో మాట్లాడారు.... స్కూల్ లో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని ఆదేశించారు . స్కూల్ లో విద్యార్థులకు బెడ్స్ ఏర్పాటు చేయాలని ఆర్డీవోకి ఆదేశించారు.. రెసిడెన్షియల్ స్కూల్లో ప్లే గ్రౌండ్ లో ఆటో వస్తువులతో పాటు ఓపెన్ జిమ్ మరియు పాఠశాల ఆవరణ సానిటేషన్ పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయినుద్దిన్ ను ఆదేశించారు.. స్కూలుకి కాంపౌండ్ వాల్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని తాసిల్దార్ ని ఆదేశించారు.. డ్రింకింగ్ వాటర్ సౌకర్యంతో పాటు వాటర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణంపై మున్సిపల్ కమిషనర్ దృష్టి సాధించాలని మంత్రి ఆదేశించారు.. స్కూల్లో ప్రతి తరగతి గది తిరుగుతూ విద్యార్థులతో ముచ్చటించారు.. 10వ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్నందున మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు... పాఠశాల సిబ్బంది సైతం విద్యార్థుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు.. అనంతరం విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి.. విద్యార్థులతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ భోజనం చేశారు.. అనంతరం మధ్యాహ్న భోజన సిబ్బంది తో పాటు వాచ్ మెన్ లను సన్మానించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు..అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ పాత 35 రెసిడెన్షియల్ స్కూల్ లో తుప్రాన్ స్కూల్ ఒకటి 10 సంవత్సరాలు ముఖ్యమంత్రి గా ప్రతినిధ్యం వహించిన నియోజకవర్గం లో ఉన్న స్కూలు పరిస్థితి చూడడానికి ఆకస్మత్తుగా వచ్చా అదనపు తరగతులు ,హాస్టల్ కి కుక్కలు రావడం బెడ్స్ డర్మిటరీ లేకపోవడం ,డ్రింకింగ్ వాటర్ సమస్య ,కౌంపౌడ్ కూలిపోయిన సమస్యలు ఉన్నాయ్.. కొంత మంది పెద్దల సహకారం సి ఎస్ ఆర్ ఫండ్స్ ఆర్డిఓ, తాసిల్దార్ ల ద్వారా కొంత సమస్యలు పరిష్కరించామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.. కలెక్టర్ గారిని విజిట్ చేయాలని తెలిపామని అన్నారు..స్కూల్ లో మార్పులు జరగాలి పాఠశాల భవిష్యత్ రూపు రేఖలు మార్చాలని ఆకస్మికంగా విజిట్ చేసానన్నారు.. అందరు సహకరించాలని ఆదర్శ మోటార్స్ వారితో లైబ్రరీ కట్టించేలా మాట్లాడమన్నారు..వేణు కార్వ వారితో బెడ్స్ డర్మిటరీ ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.. పాఠశాల వసతి సౌకర్యాలకు మిగతావారు కూడా సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు..

## రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



PONNAM PRABHAKAR
M.A. LLB,
Minister for Transport, BC Welfare,
Government of Telangana

Off : Room No. 5F-27, 5th Floor,
Dr. B.R. Ambedkar Telangana StateSecretariat,
Hyderabad - 500 022.
Ph : 040-23459924/25
Email : transportministerpeshi@gmail.com

Lr.No: 131 R&B/Roads/M(T&BCW)/2024 Date: 27.01.2024

Sri Uttam Kumar Reddy Garu,

Sub: Roads & Buildings -Husnabad Assembly Constituency -List of work proposals under CRIF-Admn.Sanction-Reg

***

The following works were proposed for development of R&B Roads in Old Karimnagar District of Husnabad Assembly constituency. The list of works proposals under CRIF are as follows.

| Sl.no | Description of work | District | Estimated cost (Rs in Crores) |
|---|---|---|---|
| 1 | Widening and Strengthening of Husnabad-Ramavaram Road from Km 1/0 to 8/6 & 13/6 to 17/5 in siddipet District:11.50 KMs | Old Karimnagar | 25.00 |
| 2 | Widening from Single lane to Double lane of road From Anthakapeta (v) to Kothakonda (v) of Husnabad Mandal : 10.00KMs | Old Karimnagar | 25.00 |
| 3 | Widening & Strengthening of single lane to double lane road from Ganneruvaram (v) to Bejjanki (v) :10.00 KMs | Old Karimnagar | 25.00 |
| 4 | Widening & Strengthening of single BT Road from Ramnagar Thanda to Madipalli X road via Bollonipalli,Gatlanarasingapoor,Maddivaripalle,Mulkanur rural bank,Mulkanur SBI bank to kothapalli,Damera village of Bheemdevarapalli (M):10.00 KMs | Old Karimnagar | 25.00 |

Therefore, I request you to kindly consider above proposal for sanction.

With regards,

Yours Sincerely,

(PONNAM PRABHAKAR)

To
Sri Nalamada Uttam Kumar Reddy Garu,
Hon'ble Minister for I&CAD and Civil Supplies Department,
Government of Telangana State,
Hyderabad.

కరీంనగర్:(జనవహిణి బ్యూరో భానుబాబు)

ఉమ్మడి కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ నియోజక వర్గంలో రూ. 100 కోట్ల వ్యయం తో నాలుగు ఆర్ అండ్ బి రోడ్లు నిర్మించడానికి నిధులు మంజూరు చేయాలని నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ, కరీంనగర్ జిల్లా ఇంఛార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో పాటు, రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రాఫీ శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారిని, ఆర్ అండ్ బి సెక్రటరీని కోరినట్లు రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖా మాత్యులు పొన్నం ప్రభాకర్.హుస్నాబాద్ నుండి రామవరం వరకు 11.5 కి. మీ ల దూరం రూ. 25 కోట్ల వ్యయం తో, అంతక్ పేట్ నుండి కొత్త కొండ వరకు 10 కి. మీ ల దూరం రూ 25 కోట్ల వ్యయం తో, గన్నేరు వరం నుండి బెజ్జంకి వరకు 10 కి. మీ ల దూరం రూ. 25 కోట్ల వ్యయం తో, రాంనగర్ తండా నుండి మడిపల్లి క్రాస్ వరకు 10 కి. మీ ల దూరం రూ. 25 కోట్ల వ్యయం తో నిర్మించ బోయే ఆర్ అండ్ బి బిటి రోడ్లకు నిధులు మంజూరు చేయాలని నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ, కరీంనగర్ జిల్లా ఇంఛార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు, రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రాఫీ శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , ఆర్ అండ్ బి సెక్రటరీ ను మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.

## గుమ్మడిదల మండల ప్రత్యేక అధికారి అఖిలేశ్ రెడ్డిని సన్మానించిన మైత్రి ఫౌండేషన్ చైర్మన్ చెన్నం శెట్టి ఉదయ్ కుమార్



పటాన్చెరు ఫిబ్రవరి 02 (జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)–బీ సంగారెడ్డి జిల్లాగుమ్మడిదల మండల ప్రత్యేక అధికారిగా వచ్చిన జిల్లా డిప్యూటీ డైరెక్టర్ వెనుకబడిన తరగతుల సాంఘిక సంక్షేమ శాఖ అధికారి అఖిలేష్ రెడ్డిని మైత్రీ ఫౌండేషన్ చైర్మన్ చెన్నంశెట్టి ఉదయకుమార్ గుమ్మడిదల గ్రామ పంచాయతీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి శాలువతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో గుమ్మడిదల పంచాయతీ ఈఓ రాములు పాల్గొన్నారు.

# యాదవ సంఘం ఆధ్వర్యంలో మూడోసారి గెలుపొందిన గూడెం మహిపాల్ రెడ్డికి ఘన సన్మానం







పటాన్చెరు ఫిబ్రవరి 02 (జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)

బీపటాన్చెరు ఎమ్మెల్యేగా మూడోసారి గూడెం మహిపాల్ రెడ్డి ఎన్నికైన సందర్భంగా పటాన్చెరు డివిజన్ పరిధిలోని యాదవ సంఘం వారి ఆధ్వర్యంలో గోకుల్ నగర్ కాలనీలో గల గోకుల్ ఫంక్షన్ హాల్ నందు సన్మాన సభ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డిని మరియు కార్పొరేటర్ మెంట్ కుమార్ యాదవ్ ని యాదవ సంఘం సభ్యులు సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా యాదవ సంఘం వారు మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో, అలాగే ఇటు డివిజన్ పరిధిలో పటాన్చెరు పరిధిలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఎన్నో అభివృద్ధి పనులు చేయడం జరిగిందని అన్నారు.కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ పటాన్చెరు చరిత్రలో కనీవినీ ఎరగని రీతిలో మూడో సారి ఎమ్మెల్యే గా గెలవడం మన ప్రియతమ నాయకుడు గూడెం మహిపాల్ రెడ్డి కే చెల్లిందనీ అన్నారు. అన్ని కులాల వారికి సమ ప్రాధాన్యత నిస్తూ, అన్ని కులాల వారికి కమ్యూనిటీ భవనాలు, పెళ్లి మండపాలు కట్టించారని అన్నారు. ఎమ్మెల్యే అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉండి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయకుమార్ డివిజన్ అధ్యక్షులు అష్ఫల్ పటాన్చెరు యాదవ సంఘం అధ్యక్షులు, యాదవ సంఘం సభ్యులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో కార్యకర్త మృతి...పాడే మోసిన అభిరుచి మధు.



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 2. జనవాహిణి న్యూస్.

బీజేపి సీనియర్ నాయకుడు హనుమంత రెడ్డి గుండెపోటుతో మరణించడంతో పాడే అభిరుచి మధు మోశారు. గొస్పాడు మండలం ఎస్ కూలురు గ్రామానికి చెందిన హనుమంతు రెడ్డి గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న అభిరుచి మధు అక్కడికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించి,ధైర్యం చెప్పి ఓదార్చారు. కార్యక్రమంలో బీజేపి కార్యకర్త పాడెను చివరివరకు మాజీ కార్యకర్తపై వున్న అభిమానాన్ని చాటుకున్నారు. నమ్ముకున్న వారి కోసం మొదటి నుంచి చివరివరకు తోడుగా ఉండే నాయకుడు అభిరుచి మధు అతిశయోక్తి లేదని నిరూపించారు. మంచి నాయకుడిని కోల్పోవడం బాధాకరం అన్నారు.

## బీజేపి లో చేరిన ఆర్యవైశ్యులు

**- బీజేపి కి అండగా వుంటాం.**

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 2. జనవాహిణి న్యూస్.

శ్రీరామ బంటు హనుమంతుడు లా బీజేపి పార్టీకి మద్దతు ఇస్తున్నారని నంద్యాల బీజేపి అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు పేర్కొన్నారు. నంద్యాల బీజేపి కార్యాలయంలో బీజేపి పట్టణ అధ్యక్షులు కసేట్టీ చంద్రశేఖర్ అధ్వర్యంలో ఆర్యవైశ్యులు అభిరుచి మధు సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామ బంటు హనుమంతుడు ఎంత నమ్మకంగా వున్నారో బీజేపి పార్టీ పై నమ్మకంతో పార్టీలో చేరుతున్నారని అన్నారు. పార్టీలో దుద్దెల శంకర్,మేడం కార్తిక్,సుంకు రమేష్ మాట్లాడుతూ అయోధ్యలో రామమందిరం నిర్మించడానికి ప్రధాని మోడీ దోహదపడ్డారని అన్నారు. మోడీ చేస్తున్న పథకాలు ఆకర్షించి పార్టీలో చేరనున్నారు. కొవ్వూరు సుబ్రమణ్యం,సత్యనారాయణ, కూరకు భారత్,అక్షయ కుమార్,చిలమనూరు రవితేజ,గేలివి కిషోర్,లగిసెట్టీ నవీన్,మోహన్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్,కిసాన్ మోర్చ అధ్యక్షులు రామకృష్ణా రెడ్డి,ఉపెంద్రణత్ రెడ్డి,లక్ష్మి రెడ్డి , పసుపుల సాయి తదితరులు పాల్గొన్నారు.



## తొలగించిన వార్డ్ బాయ్ లకు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు గా ఉపాధి కల్పించాలి

### - ఐ ఎఫ్ టి యు నేత మంగీ లాల్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవహిణి ప్రతినిధి

పర్మినెంట్ వార్డు బాయ్ ల నియామకంతో ఉపాధి కోల్పోయిన సింగరేణి ఏరియా హాస్పిటల్ పరుగు సేవల వార్డ్ బాయ్ లను సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులుగా సర్దుబాటు చేయాలని ఐ ఎఫ్ టి యు మణుగూరు ఏరియా అధ్యక్షులు ఏ మంగీలాల్ సింగరేణి యాజమాన్యాన్ని కోరారు, ఈ మేరకు శుక్రవారం సాయంత్రం ఏరియా జిఎం దుర్గం రాంచందర్ కి వినతి పత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా సింగరేణి ఏరియా హాస్పిటల్ లో పురుగు సేవల వార్డు బాయ్ లుగా ఏడు మస్టర్లకు గాను 9 మంది ఉపాధి పొందే వారిని పర్మినెంట్ వార్డ్ బాయ్ ల నియామకంతో వీ రు ఉపాధి కోల్పోయారని ఇందులో ఏడుగురు వేర్వేరు పనులు చూసుకున్నారని ఇంకా ఇరువురు మిగిలారని వీరిని సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల ఖాళీలలో సర్దుబాటు చేయాలని కోరారు, కరోనా సమయంలో సైతం వారు వ్యాధిగ్రస్తులకు సేవలు చేశారని గత ఎనిమిది నెలలుగా ఉపాధి లేక ఇబ్బంది పడుతున్నారని అప్పటినుండి సింగరేణి యాజమాన్యాన్ని పని చూపించమని ప్రాధేయ పడుతున్నారని మానవతా దృక్పథంతో సింగరేణి సామాజిక బాధ్యతలో భాగంగా వారిని సర్దుబాటు చేయాల్సిన బాధ్యత సింగరేణి యాజమాన్యానికి ఉందని ఆయన అన్నారు సీనియర్ సెక్యూరిటీ అధికారి షబిరుద్దీన్ ని కూడా కలిశామని యాజమాన్యం సానుకూలంగా స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కోసం ఎదురుచూస్తున్న వార్డ్ బాయ్ లు విద్యా సాగర్, మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

## ఈనెల 12న మణుగూరు ఐటిఐలో అప్రెంటిస్ మేళా

### - ప్రిన్సిపల్ బడుగు ప్రభాకర్ మణుగూరు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవాహిణి ప్రతినిధి

ఫిబ్రవరి 12న మణుగూరు ప్రభుత్వ ఐటిఐ లో ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిస్ మేళ నిర్వహించనున్నట్లు ప్రభుత్వ ఐటిఐ జిల్లా కన్వీనర్ ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని ఐటిఐ పూర్తి చేసుకున్న యువతి యువకుల కోసం నిర్వహిస్తున్న అప్రెంటిస్ మేళాలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ అప్రెంటిస్ మేళా కోసం భద్రాద్రి జిల్లా లోని సింగరేణి కాలారీస్ ఐటీసీ బీపీల్, ఫీమకేం, మరియు హైదరాబాద్ కు చెందిన ప్రముఖ కంపెనీలు హాజరుకానున్నట్లు తెలిపారు. అయితే ఐ టి ఐ పూర్తి చేసి అప్రెంటిస్ చేయని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవహిణి ప్రతినిధి



సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు కాంట్రాక్టు కార్మిక సంఘాల జెఎసి పిలుపు

ఐ ఎఫ్ టి యు ఏరియా అధ్యక్షులు ఏ మంగీలాల్ అధ్యక్షతన జేఏసీ నాయకులు ఆర్ లక్ష్మీనారాయణ, (ఏఐటియుసి ) ఎలాగ పల్లి జాన్,( ఐ ఎన్ టి యు సి) గద్దల శ్రీనివాస్ ( సిఐటియు ), జీ.వి వెంకటేశ్వర్లు, జానయ్య ( ఐ ఎఫ్ టి యు ) రాయల బిక్షం మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 2024 ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో సింగరేణి కాంట్రాక్టు కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని కాంట్రాక్టు కార్మిక సంఘాలు పిలుపునివ్వడం. సమ్మె పిలుపులో భాగంగా మణుగూరు ఏరియా అఖిలపక్ష కార్మిక సంఘాలు నాయకులు మాట్లాడుతూ...కార్మికులు ఏన్నో పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో నాలుగు లెబర్ కోడ్ లను తీసుకువచ్చి, కార్మిక వర్గాన్నే కట్టుబానిసలుగా, నడిచే యంత్రాలుగా చేసే కుట్రలు చేస్తుంది. 12గంటల పని విధానాన్ని తెచ్చేందుకు వేగంగా పావులను కదుపుతున్నారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికులను పర్మినెంటు చేయాలి, హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలి, పని భద్రత కల్పించాలని కోరుతూ జరిగే దేశవ్యాప్త సమ్మెలో కాంట్రాక్టు కార్మికులంత పాల్గొన్ని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి, ఐ ఎన్ టి యు సి , ఐ ఎఫ్ టి యు,, సి ఐ టి యు ఐ ఎఫ్ టి యు నాయకులు పాల్గొన్నారు.

## ఆ తల్లి కష్టం చూసి అండగా నిలిచిన ఎం.డీ.ఆర్ ఫౌండేషన్

### -ఎం డి ఆర్ ఫౌండేషన్ కో ఫౌండర్ పృథ్వీరాజ్

పటాన్చెరు ఫిబ్రవరి 02 (జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)



బీపటాన్చెరు క్యాన్సర్ బారిన పడిన కన్నకొడుకును కాపాడుకునేందుకు ఆ తల్లి ఎంతగానో తపించింది. ఉన్న ఇల్లు అమ్ముకుంది, అందిన చోటల్లా అప్పులు చేసి మరీ చికిత్స చేయించింది. అయినా కొడుకుని దక్కించుకోలేక పోయింది. కడుపున పుట్టిన బిడ్డ దూరమై గుండెపగిలిన ఆ తల్లి వేదన మాటల్లో చెప్పలేనిది. ఇల్లు గడవడం కూడా కష్టమైంది. అప్పుల భారం పెరిగింది. ఆమె దయనీయ పరిస్థితి గురించి తెలుసుకున్న ఎం.డీ.ఆర్ ఫౌండేషన్ కో - ఫౌండర్ మాదిరి పృథ్వీరాజ్ చలించిపోయారు. తక్షణ సాయంగా ఎం డి ఆర్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ మధు చేతుల మీదుగా ఆమెకు రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. తమ వల్ల అయిన సాయం చేస్తామని అన్నారు. ఏ తల్లికీ ఇలాంటి కష్టం రావొద్దని కోరుకున్నారు. సుధాకర్, లాల్ సింగ్ పాల్గొన్నారు.

## జిన్నారం ఎంపీపీ పై అవిశ్వాస తీర్మాన పత్రాన్ని రెవెన్యూ డివిజన్ అధికారికి అందజేసిన ఎంపిటిసిలు

### తక్షణమే మండల ప్రజా పరిషత్ సమావేశం నిర్వహించి తగు చర్య తీసుకోవాలి

పటాన్చెరు ఫిబ్రవరి 02 (జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)బీ




సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల ఎంపీటీసీలు సంగారెడ్డి రెవిన్యూ డివిజన్ అధికారికి జిన్నారం మండల ఎంపీపీ రవీందర్ గౌడ్ పై అవిశ్వాస తీర్మానా పత్రాన్ని అందజేయడం జరిగింది కావున తొందరగా మండల ప్రజా పరిషత్ సమావేశం నిర్వహించి మేము అందజేస్తున్న ఆ విశ్వాస తీర్మానం పై తగు చర్యలు తీసుకోవాలని సంగారెడ్డి జిల్లా ఆర్డీవోకు విన్నవించడం జరిగింది ఎంపిటిసిలు గౌండ్ల వెంకటేశం గౌడ్ ఆకుల భార్గవ్ గంగు రమేష్ ఎలిమెల స్వాతి బత్తుల సంతోష ఐదుగురు ఎంపిటిసిలు కలిసి అవిశ్వాస పత్రాన్ని సంగారెడ్డి జిల్లా రెవెన్యూ డివిజన్ అధికారికి అందజేయడం జరిగింది ఎంపిటిసిలు మాట్లాడుతూ జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ ఎంపిటిసి లను గౌరవించడం లేదని ఎంపిటిసి లకు ఎలాంటి సమాచారం లేకుండా ఒక నియంతగా ఇక్కడ ఎంపిటిసిలను సర్పంచ్లను పక్కనపెట్టి తనే నియంతగా వ్యవహరిస్తున్నాడని పార్టీ కోసమే పని చేస్తున్నాడని సర్పంచుల గాని ఎంపిటిసి లను గాని ఎటువంటి సమాచారం గానీ ఎటువంటి గౌరవం గాని ఇవ్వకుండా ఒక నియంతగా మా అందర్నీ చులకనగా చూస్తున్నాడని అందుకే అవిశ్వాసం పెడుతున్నామని ఎంపిటిసిలు తెలపడం జరిగింది. దీనిపై వెంటనే చర్య తీసుకుని అవిశ్వాసం పెట్టాలని సంగారెడ్డి జిల్లా రెవెన్యూ అధికారికి తెలియజేయడం జరిగింది

## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా వికసిత భారత్ సంకల్పము లక్ష్యంగా రూ.47.66లక్షల కోట్ల మధ్యంతర బడ్జెట్ రూపకల్పన.

### - కొట్టె మల్లికార్జున పూర్వ సివిల్స్ విద్యార్థి జర్నలిస్ట్ మరియు బీజేపి యువ నాయకులు.

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 2. జనవాహిణి న్యూస్.వికసిత భారత్ లక్ష్యంగా,ప్రజా సంక్షేమం ధ్యేయంగా కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం బడ్జెట్ రూపకల్పన చేశారు అని పేర్కొనవచ్చు. 2024 సార్వత్రిక ఎన్నికలులో భాగంగా ఈ ఏడాది ఇదే చివరి బడ్జెట్ కావడంతో ప్రతిపక్షాలు సైతం అసూయ పడేలా,విమర్శించడానికి అవకాశం లేని విధంగా పేద,మధ్య తరగతి ప్రజలు ఎదుగుదలే లక్ష్యంతో భారత దేశం ఆర్థిక వ్యవస్థకు ఊతం ఇచ్చే విధంగా ప్రపంచ 5వ ఆర్థిక వ్యవస్థ నుండి 3వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారతదేశం చరిత్ర సృష్టించే విధంగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1 2024 న రూ.47.66లక్షల కోట్లతో మధ్యంతర బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టారు. తన బడ్జెట్ ప్రసంగంలో పేద,మధ్యతరగతి ప్రజలకు ప్రయోజనం చేకూర్చే విధంగా కీలక ప్రకటనలు చేశారు. రూఫ్ టాప్ సోలార్ పాలసీ కింద కోటి ఇళ్లకు 300యూనిట్ల ఉచిత విద్యుత్ అందించనున్నట్లు ప్రకటించారు. విద్యుత్ బిల్లుల నుంచి విముక్తి లభించే విధంగా కొత్త సోలార్ పథకం ప్రకటించినట్లు చెప్పారు. అలాగే సొంత ఇళ్లులేని పేద, మధ్యతరగతి ప్రజలకు తీపి కబురు చెప్తూ వచ్చే ఐదేళ్లలో 2029 నాటికి పీఎం ఆవాస్ యోజన కింద 2 కోట్ల ఇళ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. దీని ద్వారా బస్తీలు,అద్దె ఇళ్లలో ఉంటున్న పేద ప్రజల సొంతింటి కలను నెరవేరుస్తూ వారి కళ్లలో ఆనందం వెల్లివిరిసేలా ఈ ప్రభుత్వం బాధ్యతాయుతంగా ప్రజా సంక్షేమ పరిపాలన కొనసాగిస్తుంది అని ప్రజలు చెప్పుకునేలా పనిచేస్తుంది అని పేర్కొన్నారు. అలాగే పాడి రైతులను ప్రోత్సహించేందుకు ప్రత్యేక సమగ్ర కార్యక్రమం చేపట్టనున్నట్టు వెల్లడించారు. నానో యూరియా తర్వాత పంటలకు నానో డీఏపీ కింద ఎరువు అందజేస్తామని ప్రకటించారు. పరిశోధన,సృజనాత్మకతకు మెరుగులు దిద్దేలా రూ.లక్ష కోట్ల నిధి ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. జిల్లాలు, బ్లాక్‌ల అభివృద్ధి కోసం దేశంలోని అన్ని రాష్ట్రాలతో కలిసి పనిచేస్తామని ప్రకటించారు. పర్యాటక ప్రాంతాల అభివృద్ధిలో అన్ని రాష్ట్రాలకు తోడ్పాటు అందిస్తామన్నారు. నూతన సంస్కరణల అమలు సాకారం లక్ష్యంగా రాష్ట్రాలకు 50 ఏళ్ల పాటు రూ.75 వేల కోట్ల వడ్డీలేని రుణాలను అందించనున్నట్లు ప్రకటించారు. విదేశీ పెట్టుబడులు గణనీయంగా పెరిగాయి అని పేర్కొంటూ, మోడీ గారి నేతృత్వంలో విదేశీ పెట్టుబడులకు ఇది స్వర్ణయుగమన్నారు. మౌలిక వసతుల రంగానికి రూ.11.11 లక్షల కోట్ల కేటాయింపులు చేయనున్నట్లు ప్రకటించారు.

## సింగరేణి వైద్య అధికారుల నిర్లక్ష్యం రిటైర్డ్ కార్మికుడి మృతి

### - సందర్శించిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ జెడ్పివైస్ చైర్మన్ బి అయోధ్య...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవహిణి ప్రతినిధి



సింగరేణి వైద్యఅధికారుల నిర్లక్ష్యం మూలంగా సింగరేణి కార్మికుడు నిండు ప్రాణం బలైందని దీనికి సింగరేణి వైద్య అధికారులు సింగరేణి సూపర్డెంట్ బాధ్యత వహించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉమ్మడి ఖమ్మం జిల్లా జెడ్పిమాజీ వైస్ చైర్మన్ బి. అయోధ్య డిమాండ్ చేశారు.

మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని సుందర నగర్ గ్రామానికి చెందిన ముసిని నాగేశ్వరరావు (65) మణుగూరు ఓసి ఫోర్లో పనిచేస రిటైర్ అయినారు. వీరికి ఒక అబ్బాయి ఒక అమ్మాయి. బుధవారం నాడు చాతిలో నొప్పి రావడంతో మణుగూరు సింగరేణి ఆసుపత్రికి తీసుకెళ్లడంతో డాక్టర్స్ వారిని కొత్తగూడెం సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగింది. మెన్స్ వార్డు రెండో రూము కేటాయించి ఎక్సరే, బ్లడ్ పరీక్షలు చేసి అంతా నార్మల్ గా ఉందని డీపీ కూడా మంచిగానే ఉందని చెప్పారు. ఒక సెలూన్ బాటలు పెట్టారని ప్రాబ్లం ఏమిటి అని డాక్టర్స్ ని అడిగిన ఏమీ లేదని అంతా నార్మల్ గా ఉందని చెప్పారు.శుక్రవారం ఉదయం అకస్మాత్తుగా గుండె పోటు తో మరణించారనీ, రెండు రోజులుగా ఆసుపత్రిలో బాధపడుతున్న సింగరేణి డాక్టర్స్ ఏమాత్రం పట్టించుకోలేదని నా కొడుకు వచ్చి ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్దాం అని చెప్పారని అంతలోనే ఈ విధంగా జరిగిందని, కేవలం సింగరేణి ఆసుపత్రి డాక్టర్స్ నిర్లక్ష్యం మూలంగానే నా భర్త చనిపోయారని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లిన నా భర్త బతుకే వాళ్ళని తన భార్య నాగమణి అయోధ్యకి తమ గోడును విన్నవించుకున్నారు. ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్స్ పై చర్యలు చేపట్టాలి. భవిష్యత్తులో ఇలా జరగకుండా అధికారులు చర్యలు చేపట్టాలి.బి అయోధ్య (సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుసింగరేణి రిటైర్ కార్మికుల పట్ల సింగరేణి డాక్టర్స్ చిన్నచూపు చూస్తున్నారని డాక్టర్లు నిర్లక్ష్యం మూలంగా ఒక నిండు ప్రాణం బలైందని మూసిని నాగేశ్వరరావు గుండెపోటుతో మరణించడం పట్ల సింగరేణి సూపర్డెంట్ విచారణ జరపాలని, చూస్తూ చూస్తూ చేతులారా ప్రాణం పోయిందని, దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య డిమాండ్ చేశారు. భవిష్యత్తులో సింగరేణి రిటైర్డ్ కార్మికుల పట్ల నిర్లక్ష్య వహించకూడదని అందరికీ సమాన దృష్టితో వైద్యం అందించాలని వారు డిమాండ్ చేశారు. మూసిని నాగేశ్వరరావు ఉదయాన్నే ప్రదర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుగ్యాల సుధాకర్, కార్యవర్గ సభ్యులు ఆధర్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా జీఎంలకు దిశా నిర్దేశం

**- 60 రోజులు 140 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తే లక్ష్యం**
**- రోజుకు 2.3 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలి.**
**- దేశ ఇంధన అవసరాల కోసం 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలి.**
**- ఏరియా జీఎంలకు సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ దిశా నిర్దేశం..**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవహిణి ప్రతినిధి

దేశ, రాష్ట్ర ఇంధన అవసరాలను తీర్చేందుకు వీలుగా ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని ఎట్టి పరిస్థితుల్లోనూ సాధించాల్సిందేనని.. దీని కోసం అందరూ సమష్టిగా, ప్రణాళికాబద్ధంగా ముందుకుసాగాలని సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బొగ్గు ఉత్పత్తి పురోగతి, నూతన ప్రాజెక్టులపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న వేసవిలో విద్యుత్ డిమాండ్ గరిష్టంగా ఉంటుందని%ూ%. ఈ నేపథ్యంలో థర్మల్ విద్యుత్ కేంద్రాలు నిరాటంకంగా విద్యుత్ ఉత్పత్తి చేయడానికి వీలుగా సింగరేణితో ఒప్పందం ఉన్న అన్ని థర్మల్ కేంద్రాలకు తగినంతగా బొగ్గు రవాణా చేయాలని స్పష్టం చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న 70 మిలియన్ టన్నుల లక్ష్యాన్ని చేరుకోవడానికి మిగిలిన రెండు నెలల కాలంలో ఇంకా 140 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాల్సిన అవసరం ఉందన్నారు. రోజుకు కనీసం 2.3 లక్షల టన్నులకు తగ్గకుండా బొగ్గు ఉత్పత్తి చేస్తే నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు బొగ్గు ఉత్పత్తి, రవాణా ఆశాజనంగా ఉందని పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి 10 నెలల కాలంలో 56.7 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని లక్ష్యంగా నిర్దేశించుకోగా 56.3 మిలియన్ టన్నులను సాధించగలిగామని.. గత ఏడాది ఇదే సమయానికి సాధించిన ఉత్పత్తి లక్ష్యంపై 4 శాతం వృద్ధిని నమోదు చేసినట్లు తెలిపారు. అలాగే 56.7 మిలియన్ టన్నుల బొగ్గు రవాణాను లక్ష్యంగా నిర్దేశించుకోగా... 57.23 మిలియన్ టన్నులను రవాణా చేశామని.. గత ఏడాదితో పోల్చితే బొగ్గు రవాణా విషయంలో 6 శాతం వృద్ధి నమోదైందని వెల్లడించారు. ఈ ఏడాది ఇప్పటి వరకు 344 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించామని.. గత ఏడాది తో పోల్చితే 4 శాతం అధికమన్నారు. అయితే ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన 60 రోజుల్లో నిర్దేశిత లక్ష్యాలను సాధించడానికి వీలుగా రోజుకు 15.6 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ను తొలగించాలని, తద్వారా బొగ్గు ఉత్పత్తి పెరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యంగా భూపాలపల్లి, మందమర్రి, శ్రీరాంపూర్ ఏరియాల్లో ఉత్పత్తి పెంపుదలకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయా ఏరియాల జీఎంలను ఆదేశించారు. ఓవర్ బర్డెన్ తొలగింపు కాంట్రాక్టర్లు నిర్దేశిత సంఖ్యలో యంత్రాలను అందుబాటులో ఉంచేలా చూడాలని ఆదేశించారు. వారి పనితీరుపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించాలన్నారు.

అలాగే నూతన ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహిస్తూ... ఈ ఆర్థిక సంవత్సరంలో చేపట్టాలనుకున్న ఒడిశా లోని నైనీ కోల్ బ్లాక్, కొత్తగూడెం ఏరియాలోని వీకే కోల్ మైన్, బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి ఓసీ, ఇల్లందు ఏరియాలోని జేకే ఓసీ గని ప్రారంభానికి కావాల్సిన అటవీ, పర్యావరణ అనుమతులపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మొత్తం 19.80 మిలియన్ టన్నుల సామర్థ్యం ఉన్న ఈ ప్రాజెక్టులను వీలైనంత త్వరగా ప్రారంభించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే వచ్చే ఆర్థిక సంవత్సరంలో ప్రారంభించుకోవాల్సిన రామగుండం-3 ఏరియాలోని ఆర్జీ కోల్ మైన్, బెల్లంపల్లి ఏరియాలోని ఎంవీకే ఓసీకి సంబంధించి అనుమతుల కోసం ప్రయత్నాలను ముమ్మరం చేయాలన్నారు.

సమీక్షా సమావేశంలో సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణరావు (ఈ అండ్ ఎం), ఎన్.వి.కె.శ్రీనివాస్ (ఆపరేషన్స్), జి.వెంకటేశ్వరరెడ్డి (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్), ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(కోల్ మూమెంట్) జె.అల్విన్, జీఎం (కో ఆర్డినేషన్) ఎం.సురేశ్, జీం(సీపీపీ) జక్కం రమేశ్, జీఎం(మార్కెటింగ్) జి.దేవేందర్, మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్, అన్ని ఏరియాల జీఎంలు, కార్పోరేట్ జీఎంలు పాల్గొన్నారు.

# టీఎస్యూటీఎఫ్ పాకెట్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే పాయం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవహిణి ప్రతినిధి

మణుగూరు మండలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (ప్రజా భవన్) లో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నూతన సంవత్సర పాకెట్ క్యాలెండరు ఆవిష్కరించిన పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో టీఎస్యుటిఎఫ్ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# చెవులు కుట్టు వేడుకలో పాల్గొన్న పాయం




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవహిణి ప్రతినిధి

మణుగూరు మండలంలో అశోక్ నగర్ గ్రామ వాస్తవ్యులు గాండ్ల సురేష్ కుమార్తె ఈషిక చెవులు కుట్టు వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు.

ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వీణవంక గ్రామ స్పెషల్ ఆఫీసర్ గా ఎంపీడీవో శ్రీనివాస్....

## శుభాకాంక్షలు తెలుపుతూ, సన్మానించిన పాలకవర్గం



వీణవంక, ఫిబ్రవరి 2( జనవహిణి ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాలలో జనవరి 31వ తేదీన సర్పంచుల పదవీకాలం ముగియడంతో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ ఆఫీసర్ల పాలనకు తెరలేపింది. అందులో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు,జిల్లా పంచాయతీ రాజ్ అధికారి, జిల్లా అధికారుల సమన్వయంతో మండల పరిధిలోని విధులు నిర్వహించే గెజిటెడ్ అధికారులను గ్రామాలకు స్పెషల్ ఆఫీసర్ గా నియమించారు. వీణవంక మండలంలోని 26 గ్రామాలకు 13 మంది గెజిటెడ్ ఆఫీసర్లు, ఇద్దరు మాత్రమే నాన్ గెజిటెడ్ ఆఫీసర్లు లు గా నియమించబడ్డారు. అందులో భాగంగానే మండల కేంద్రంలో ఎంపీడీవో శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టారు.ఆయనను మాజీ సర్పంచులు ఎంపిటిసిలు వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు సన్మానించారు.

# నూతన ఎస్సై ని సన్మానించిన డీజేఎఫ్ మండల కమిటీ సభ్యులు




తిరుమలగిరి, జనవహిణి ప్రతినిధి సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం, తిరుమలగిరి మండలం. నూతనంగా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా చార్జ్ తీసుకున్న సత్యనారాయణ గౌడ్ ను డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ తిరుమలగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఎస్సై మండలంలో శాంతి భద్రతల కోసం ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి జె ఎఫ్ రాష్ట్ర నాయకులు ఎండి రహమాన్ అలీ, మండల అధ్యక్షుడు చిలుకల ప్రకాష్ యాదవ్, కోశాధికారి నీర్మాల బాలకృష్ణ, కార్యదర్శి పత్తెపురం విజయ్, ప్రచార కార్యదర్శి ఊడుగు సుధాకర్, పత్తె పురం రఘు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు సువర్ణావకాశం..

**- యువత ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలి.**
**- ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన జాబ్ మేళా**
**వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని..**




హనుమకొండ ఫిబ్రవరి 02 ( జనవహిణి ప్రతినిధి హన్మకొండ జవహర్ లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో యువజన సర్వీసుల శాఖ, తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, హన్మకొండ జిల్లా అదనపు కలెక్టర్లు రాధిక గుప్త, శుక్లాలు హాజరైనారు. వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయినీ రాజేందర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ హన్మకొండలో జాబ్ మేళ నిర్వహించడం చాల సంతోషం. ఈ జాబ్ మేళాలో పాల్గొంటున్న 65 పైగా కంపెనీలు సుమారు 5000 వరకూ పైగా ఉద్యోగాలు కల్పించడం జరుగుతుంది.


వివిధ కంపెనీలు ఉద్యోగ అవకాశాల కోసం సుదూర ప్రాంతాలకు వెళ్ళకుండా స్థానికంగా ఇక్కడే విద్యావకాశాలు కల్పించడం జరిగింది. యువతలో నైపుణ్యాలను వెతికి తీసేందుకు , యువతకు ప్రభుత్వ ప్రైవేట్ రంగ సంస్థల్లో స్థానికంగా పెద్ద సంఖ్యలో ఉపాధి కల్పించడం జరుగుతుంది. యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతను ఆదుకోవడం కోసం ఇలాంటి మరిన్ని జాబ్ మేళాలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తామని అన్నారు

# పార్లమెంటు ఎన్నికల కోసం కౌంటింగ్ సెంటర్,స్ట్రాంగ్ రూం ల పరిశీలన, జిల్లా కలెక్టర్ రాజర్షి షా

నర్సాపూర్, ఫిబ్రవరి 2: జనవహిణి ప్రతినిధి పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మెదక్ జిల్లాలో ఉన్న నర్సాపూర్ నియోజకవర్గం లో ఇంజినీరింగ్ కళాశాల లో ఏర్పాటు చేసిన కౌంటింగ్ సెంటర్,స్ట్రాంగ్ రూంలను శుక్రవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ఎన్నికల సంఘం సూచనలతో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం ఇంజనీరింగ్ కళాశాల లో కౌంటింగ్ సెంటర్, స్ట్రాంగ్ రూం లను పరిశీలించడం జరిగిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల కోసం నర్సాపూర్ నియోజకవర్గం లో ఉన్న కళాశాలలో 5 సెగ్మెంట్ లకు కౌంటింగ్ సెంటర్, ఒక పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ సెంటర్ ను ,ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల లో 2 సెగ్మెంట్ లకు కౌంటింగ్ సెంటర్ లను ఏర్పాటు దిశగా ఏర్పాట్లు చేస్తున్నామని , కౌంటింగ్ సెంటర్,స్ట్రాంగ్ రూంలలో ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు,నర్సాపూర్ ఆర్డీఓ శ్రీనివాసులు,తహశీల్దార్ కమలద్రి, కళాశాల ప్రిన్సిపాల్ బాపిరాజు,ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల ప్రిన్సిపాల్ బిక్షపతి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జనవాహిని
ప్రతిక్షణం ప్రజలపక్షం




# తమిళంలో అడుగు పెట్టిన నీహారిక

మెగా ఫ్యామిలీ నుంచి హీరోయిన్ గా వచ్చిన ఒకే ఒక్క నటి నిహారిక కొణిదెల. ఇటీవలే నిహారిక తన భర్త చైతన్యతో విడాకులు తీసుకుంది. విడాకుల తర్వాత నిహారికా చాలా యాక్టవ్ అయ్యింది. సోషల్ మీడియాలో ఈ అమ్మడు రెగ్యులర్ ఫోటోలు షేర్ చేస్తూ.. అభిమానులకు టచ్ లోనే ఉంటుంది. అయితే హీరోయిన్ గా నిహారిక ఎక్కువ సినిమాల్లో నటించలేదు. ఆమె తిరిగి సినిమాల్లో హీరోయిన్ గా నటించాలని మెగా ఫ్యాన్స్ ఎప్పటినుంచో కోరుకుంటున్నారు. ఎట్టకేలకు ఇప్పుడు నిహారిక సినిమాల్లోకి రీ ఎంట్రీ ఇస్తుంది. దాదాపు ఐదేళ్ల తర్వాత నిహారిక సినిమాలో నటించనుంది. నిహారిక 2016లో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. 'ఒక మనసు' సినిమాతో హీరోయిన్ గా మారింది నిహారిక. ఈ సినిమాలో నాగ శౌర్య హీరోగా నటించాడు. అయితే ఈ సినిమా ఆశించిన స్థాయిలో విజయం సాధించలేకపోయింది. ఆతర్వాత ఒకటి రెండు సినిమాల్లో నటించింది. మెల్లగా సినిమాలకు దూరమైన ఈ చిన్నది యూట్యూబ్ వీడియోలు చేస్తూ బిజీ అయ్యింది. ఆ తర్వాత నిర్మాణరంగం వైపు అడుగులేసింది. ఇన్నాళ్లకు మళ్లీ నటనతో ఆకట్టుకోవడానికి రెడీ అవుతుంది నిహారిక. తమిళంలో నిహారిక కొత్త సినిమా రెడీ అవుతోంది. ఈ చిత్రానికి 'మద్రాస్కరణ్' అనే టైటిల్ ను ఖరారు చేశారు. మలయాళ నటుడు షేన్ నిగమ్‌తో కలిసి నిహారిక స్క్రీన్‌ను పంచుకుంటుంది. షేన్‌కి ఇదే తొలి తమిళ సినిమా. నిహారికకు ఇది రెండో తమిళ చిత్రం. గతంలో నిహారిక 'ఒరు నల్ల బల్ పాతు సోల్రన్' అనే తమిళ సినిమాలో నటించింది. తాజాగా ఈ సినిమా నుంచి నిహారిక పోస్టర్ ను రిలీజ్ చేశారు.



# చిరంజీవికి చిన్ని కృష్ణ క్షమాపణలు

టాలీవుడ్ ప్రముఖ సినీ రచయిత చిన్నికృష్ణ.. పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవికి క్షమాపణలు చెప్పారు. 'ఇంద్ర'లాంటి బ్లాక్‌బస్టర్ హిట్ ఇచ్చినా తనను చిరంజీవి ఇంటికి పిలిచి భోజనం కూడా పెట్టలేదని అప్పట్లో చిన్నికృష్ణ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. అంతే కాకుండా చిరంజీవిని దుర్భాషలాడుతూ మాట్లాడారు. అయితే తాజాగా ఈ వ్యాఖ్యలపై చిరంజీవికి క్షమాపణలు చెబుతూ ఎమోషనల్ వీడియో విడుదల చేశాడు. చిరంజీవికి పద్మవిభూషణ్ వచ్చిందని తెలిసి చాలా సంతోషించా. ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపాను. ఈ భూమ్మీద పుట్టిన అందరూ అనను కానీ కొందరు తప్పులు చేస్తారు. తప్పులు మాట్లాడతారు అన్నది నగ్నసత్యం. నా మీద నమ్మకంతో నన్ను పిలిచి ఇంద్ర సినిమా ఇచ్చిన చిరంజీవిగారిని నాకు బ్యాడ్ టైమ్ నడుస్తున్న సమయంలో పేర్లు చెప్పను కానీ కొందరి ప్రభావం వల్ల అన్నయ్యపై పలు వ్యాఖ్యలు చేశాను. నోటికొచ్చినట్లు మాట్లాడాను. ఇష్యూ జరిగినప్పటి నుంచి ఇప్పటిదాకా చిరంజీవిగారికి ఎదుటపడలేదు. ఆయనకు పద్మ విభూషణ్ వచ్చిందని విష్ చేయడానికి ఇంటికివెళితే ఆయన నన్ను రిసీవ్ చేసుకున్న విధానం, నా భార్యబిడ్డలు, వారి బాగోగులు గురించి అడిగిన తీరు చూసి నాలో నేనే బాధ పడ్డాను. 'ఇలాంటి వ్యక్తినా నా నోటితో తప్పుగా మాట్లాడాను' అని నా తప్పు తెలుసుకుని క్షమించమని అన్నయ్యను అడిగాను. ఎంతో ఆప్యాయంగా మాట్లాడారు. అన్నయ్య మనసారా మాట్లాడటమే కాకుండా 'కలిసి పని చేద్దాం.. మంచి కథ చూడు' అన్నారు. ఈసారి మీతో చేయబోయే సినిమా దేశమంతా గుర్తుంచుకునేలా ఉంటుంది అన్నయ్య. అంత గొప్ప కథ రాస్తాను. అంటూ అన్నయ్యకు తెలిపాను. మళ్లీ జన్మంటూ ఉంటే ఆయనకు సోదరుడిగా పుట్టాలని కోరుకుంటున్నాను అంటూ చిన్నికృష్ణ చెప్పుకోచ్చాడు.

# ఆర్కె నాయుడు ద 100



మొగలిరేకులు సీరియల్‌లో ఆర్కే నాయుడుగా బుల్లితెర ప్రేక్షకులకు అలరించిన టాలీవుడ్ నటుడు ఆర్కే సాగర్. 'సిద్దార్థ' అనే సినిమాతో హీరోగా ఎంట్రీ ఇచ్చి, ప్రభాస్ 'మిస్టర్ ఫర్‌ఫెక్ట్', 'షాదీ ముబారక్ సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇక చాలా గ్యాప్ తర్వాత ఆర్కే సాగర్ నటిస్తున్న తాజా చిత్రం 'ద 100' . ఈ సినిమాకు రాఘవ్ ఓంకార్ శశిధర్ దర్శకత్వం వహిస్తున్నాడు. గతంలో దర్శకుడు రాఘవ్ ఓంకార్ డైరెక్ట్ చేసిన ఇండిపెండెంట్ ఫిలిమ్స్ కు చాల అంతర్జాతీయ అవార్డ్స్ వచ్చాయి. ఈ నేపథ్యంలో 'ద 100' సినిమాతో దర్శకుడిగా వెండితెరకు పరిచయం అవుతున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఇక ఈ పోస్టర్ చూస్తుంటే సాగర్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపించబోతున్నాడు. ఈ సినిమాపై దర్శకుడు రాఘవ్ ఓంకార్ మాట్లాడుతూ.. ఈ చిత్రంలో సాగర్ విక్రాంత అనే ఐపిఎస్ అధికారి పాత్రలో కనిపించబోతున్నట్లు తెలిపాడు. ఇక 'ద 100' చిత్రంలో తన పాత్ర కోసం ఆర్కే సాగర్ ఫిట్నెస్ మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు ఈ పోస్టర్ చూస్తే అర్థం అవుతుంది. టైటిల్ పోస్టర్ లో పంచింగ్ హ్యాండ్ ని గమనిస్తే.. ఇది ఒక ఇంట్రెస్టింగ్ కాన్సెప్ట్ తో మంచి యాక్షన్ ఎంతటైనర్ గా రాబోతుందని అర్థమవుతుంది. విక్రాంత్ ఐపిఎస్ పాత్రలో ఆర్కే సాగర్ ఇంప్రెస్ చేయనున్నాడు, ఇదొక ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ అలాగే కమర్సియల్ ఎలిమెంట్స్ ఉండబోతున్నాయని, ఇంట్రెస్టింగ్ స్క్రీన్ ప్లే తో ఈ సినిమా ఉంటుందని ఈ చిత్రం నిర్మాతలు తెలిపాడు. ఈ సినిమాకు శ్యామ్ కె నాయుడు సినిమాటోగ్రఫీ అందిస్తుండగా.. అర్జున్ రెడ్డి, యానిమల్ ఫేమ్ హర్షవర్ధన్ రామేశ్వర్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నాడు. షూటింగ్ పూర్తి చేసుకుని ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్స్ పనుల్లో బిజీగా ఉన్న ఈ చిత్రం త్వరలోనే విడుదల తేదీని ప్రకటించనుంది.

# నటి పూనమ్ పాండే హఠాన్మరణం

## గర్భాశయ క్యాన్సర్‌తో మరణించినట్లు వెల్లడి



బాలీవుడ్ మోడల్, హీరోయిన్ పూనమ్‌పాండే శుక్రవారం హఠాన్మరణం చెందారు. కొన్నాళ్లుగా గర్భాశయ క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆమె ఉదయం తుది శ్వాస విడిచారు. ఈ విషయాన్ని ఆమె సిబ్బంది సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. పూనమ్ మరణించే సమయానికి క్యాన్సర్ ఫైనల్ స్టేజ్‌లో ఉందని, ఉత్తర ప్రదేశలోని తన స్వగృహంలోనే ఆమె కన్ను మూసిందని మేనేజర్ పారుల్ వెల్లడించారు. ఇంటర్ చదువుతుండగా మోడలింగ్‌లోకి వచ్చిన పూనమ్ నషా చిత్రంతో బాలీవుడ్‌కి హీరోయినగా ఎంట్రీ ఇచ్చింది. అర్ధ నగ్న ఫొటోలతో కుర్రకారుకి నిద్ర లేకుండా చేసేది. అందాల ప్రదర్శనే ఆమెను అనేక వివాదాల్లోకి లాగింది. విమర్శలకు గురి చేసింది. హీరోయినగా కంటే ఆమె వివాదాలతోనే ఎక్కువ పాపులారిటీ సంపాదించింది. గర్భాశయ క్యాన్సర్‌తో పూనమ్ మృతి చెందిందనట్లు పూనమ్ పాండే రియల్ అనే ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వార్త విన్న పూనమ్ అభిమానులు షాక్‌కు గురవుతున్నారు. 'ఈ ఉదయం మాకు చాలా కఠినమైనది. గర్భాశయ క్యాన్సర్‌తో పూనమ్ పాండే మరణించారని తెలియజేయడానికి చాలా బాధపడుతున్నాను. ఈ దుఃఖ సమయంలో ఆమెను గుర్తుచేసుకోవాల్సి ఉంది' అని ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పేర్కొన్నారు. కాన్పూర్‌లో జన్మించిన పూనమ్ పాండే మోడల్‌గా కెరీర్ ప్రారంభించింది. తొలుత ఓ షార్ట్ ఫిల్మ్‌లో నటించి 2013లో 'నషాతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టి తొలి చిత్రంతోనే హాట్‌బ్యూటీగా గుర్తింపు తెచ్చుకుంది. హిందీతోపాటు కన్నడ, తెలుగు, బోజ్‌పురి భాషల్లో నటించింది. తెలుగులో మాలిని అండ్ కో చిత్రంలో నటించింది. ఆమె నటించిన చివరి చిత్రం ద జర్నీ ఆఫ్ కర్మ. అయితే సినిమాల కన్నా ఆమె వివాదస్పద వ్యాఖ్యలతోనే ఫేమస్ అయింది. సెమీ న్యూడ్ ఫొటోలతో సోషల్ మీడియాను హీటెక్కించేది. అయోధ్యలో రామ్‌లల్లా ప్రాణ ప్రతిష్ఠ రోజున జై శ్రీరామ్ అంటూ ఇనస్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది పూనమ్. ఇంటిపై హనుమాన జెండా ఎగురవేసింది. తులసి మొక్క ముందు దీపారాధన చేసిన ఫొటోలను షేర్ చేసింది. అయితే ఆ ఫోటోలో ఆమె కనిపించలేదు. ఆ తదుపరి మూడు రోజుల క్రితం ఓ క్రూజ్ షిప్‌లో తన సిబ్బందితో ప్రయాణిస్తున్న వీడియో షేర్ చేసింది. ఆ వీడియోలో చాలా ఆరోగ్యంగా ఉన్నట్లు కనిపించింది. 2011 వరల్డ్ కప్ సమయంలో ఇండియా గెలిస్తే నగ్న ప్రదర్శన చేస్తానని ఓ వీడియో ద్వారా తెలిపి జనాలకు షాక్ ఇచ్చింది పూనమ్. బీసీసీఐ అందుకు అంగీకరించకపోవడంతో పాటు ఆమెపై మండిపడటంతో వెనకడుగు వేసింది. 2020లో సామ్ బాంబేని పెళ్లి చేసుకుంది. కొన్ని రోజులకే ఇద్దరి మధ్య వివాదాలు తలెత్తాయి. శారీరక, మానసిక వేధింపులకు గురి చేస్తున్నాడని ఓ సందర్భంలో ఆరోపించింది. హనీమూన్ కోసం గోవా వెళ్లిన సందర్భంలో ఇద్దరి మధ్య మరోసారి గొడవ జరగడంతో గోవా పోలీసులకు ఫిర్యాదు చేసింది. తనపై దాడికి దిగాడని ఫిర్యాదులో పేర్కొంది. తర్వాత ఆమె సామ్‌కు విడాకులిచ్చింది. అప్పటి నుంచి పూనమ్ ఒంటరిగానే ఉంటోంది. 2014లో తన వ్యక్తిగత వెబ్‌సైట్‌లో అసభ్యకర వీడియోలు పోస్ట్ చేసినందుకు గానూ అనేక విమర్శలు ఎదుర్కొంది. 2019లో పూనమ్ బోల్డ్ కంటెంట్, హాట్ ఫొటోలు, వీడియోలతో ఓ యాప్ డెవలప్ చేయించింది. దానిని లాంచ్ చేయడానికి ప్రయత్నించగా అది పాలసీలకు వ్యతిరేకంగా ఉందని గూగుల్ ప్లే స్టోర్‌లో తిరస్కరించింది. ఆ యాప్‌ను కొంతకాలం తన పర్సనల్ వెబ్‌సైట్‌లో ఉంచింది. తర్వాత ఆ సైట్ నుంచి కూడా ఆ కంటెంట్‌ను తొలగించారు. లాక్ డౌన్ సమయంలో కొవిడ్ నిబంధనలను ఉల్లంఘించినందుకు ముంబై పోలీసులు ఆమెను అరెస్ట్ చేశారు.

## బలగం తరవాత మరో గ్రామీణ నేపథ్యం ప్రజలకు దగ్గరగా అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్

యువ నటుడు సుహాస్ ఇంతకు ముందు 'కలర్ ఫోటో' సినిమాతో వచ్చీరాగానే జాతీయ అవార్డు గెలుచుకుంది. తరువాత 'రైటర్ పద్మభూషణ్' అనే సినిమాలో కూడా కథానాయకుడిగా చేసాడు, ఆ సినిమాకి మిశ్రమ స్పందన వచ్చింది, కానీ నిర్మాతకి డబ్బులు వచ్చాయి అన్నారు. ఇప్పుడు అదే సుహాస్ 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఇంతకు ముందు అతని రెండు సినిమాలకి ఇద్దరు కొత్త దర్శకులు పరిచయం అయితే, ఈ సినిమాతో దుష్యంత్ అనే ఇంకో దర్శకుడు పరిచయం అయ్యాడు. ఈ సినిమాకి గీత ఆర్ట్స్ లాంటి పెద్ద సంస్థ వెనకాల నిలుచుంది. ధీరజ్ మొగిలినేని ఈ సినిమాకి నిర్మాత. ప్రముఖ నిర్మాత గీత ఆర్ట్స్ బన్నీ వాస్, దర్శక నిర్మాత వెంకటేష్ మహాలు ఈ సినిమాకి సమర్పకులుగా వున్నారు. ఈ సినిమా కథా నేపథ్యం దర్శకుడు దుశ్యంత్ తన స్వీయ అనుభవాలు, అలాగే తన ఊర్లో జరిగిన కొన్ని నిజ సంఘటనల ఆధారంగా తీశానని విడుదలకి ముందు చెప్పారు. నటి శరణ్య ఇందులో ఇంకో ప్రధాన పాత్ర పోషించింది. ఈ కథ ఒక పీరియడ్ డ్రామా అంటే 2007 ప్రాంతంలో అంబాజిపేట అనే గ్రామంలో జరిగినది. ఆ ఊర్లో పెద్ద మనిషిగా వున్న వెంకట్ (నితిన్ ప్రసన్న), అదే వూర్లో చాలామందికి అప్పులు ఇచ్చి వడ్డీలు వసూలు చేసుకుంటూ ఉంటాడు.